క్లుప్తంగా

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు



తనిఖీ చేస్తున్న అధికారులు

రాజంపేట : విత్తనాల డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ అధికారి (ఏడీఏ) అపర్ణ అన్నారు. శుక్రవారం రాజంపేట మండలంలో టాస్క్‌ఫోర్స్ టీం ఆధ్వర్యంలో విత్తనాల షాపులలో తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా సీడ్ డీలర్ల స్టాక్ రిజిస్టర్లలో వివరాలను నమోదు చేయాలని సూచించారు. రైతులకు తప్పకుండా విక్రయ రసీదు అందించాలని డీలర్లను సూచించారు. కార్యక్రమంలో ఏవో శృతి, ఏఎస్సై సంజీవ్ లు పాల్గొన్నారు.

దివ్యాంగుల జీవో విడుదలపై హర్షం



మాట్లాడుతున్న చిప్ప దుర్గాప్రసాద్

కామారెడ్డి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం జీవో 89 విడుదల చేయడంపై విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మాట్లాడారు. 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు విద్యార్హతతో సంబంధం లేకుండా ఉపకరణ పరికరాలు పంపిణీ చేయాలని జీవో 89 విడుదల చేయడంపై సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో నితిశ్‌రెడ్డి, గాడి నర్సింలు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి



మాజీ ఎంపీటీసీ సభ్యురాలిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

బాన్సువాడ రూరల్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకారం అందించాలని బోర్లం జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఆయన వేసవి సెలవుల్లో నిర్వహించిన స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణకు సహకరించిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రావణి దేవేందర్‌రెడ్డిని పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి సన్మానించారు. సుమారు 10మంది నిరుపేద పేద విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్చుకోవడానికి ఆర్థికసాయం అందించారన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ శ్రీనివాస్, సరిత, నర్సింహచారి, ఆనంద్‌కుమార్, హమీద్, కుర్మ గంగాధర్ , మన్నె విఠల్ తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఉంచాలి



ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఎల్లారెడ్డి: తడి,పొడి చెత్తను వేర్వేరుగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ మహేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులలో తడి, పొడి చెత్త వేర్వేరుగా ఉంచే విధానంపై అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా ఉంచాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు తదితరులున్నారు.

పుస్తకాల పంపిణీ

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం వివిధ ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలను మండల ప్రత్యేక అధికారి కిషన్ ఆధ్వర్యంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్, హెచ్‌ఎం, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



సాయిబాబా



సాక్షిత

నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని అచ్చంపేట ఆదర్శ పాఠశాల ఆరో తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాల్లో జక్కాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కే. సాయిబాబా మండల టాపర్‌గా, కే. అక్షిత మండల నాల్గవ టాపర్‌గా నిలిచారు. ఆదర్శ పాఠశాలకు విద్యార్థులు ఎంపిక కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



గుండెకల్లూర్‌లో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంఈవో



కొమలంచలో విద్యార్థులకు నగదును అందజేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ

ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన



బీబీపేటలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న డీఈవో రాజు



కామారెడ్డిలో పాల్గొన్న ఇందిరానగర్ హైస్కూల్ ఉపాధ్యాయులు

- డీఈవో రాజు
- జిల్లాలో బడిబాట ప్రారంభం

బీబీపేట/మాచారెడ్డి/నిజాంసాగర్/భిక్కనూరు/బిచ్కుంద/కామారెడ్డి అర్బన్/దోమకొండ/రామారెడ్డి/లింగంపేట/సదాశివనగర్/ఎల్లారెడ్డి/నస్రుల్లాబాద్/బాన్సువాడ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన చేస్తామని కామారెడ్డి డీఈవో రాజు అన్నారు. శుక్రవారం పాల్వంచ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే బీబీపేట మండలకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, అందిస్తున్నామని తెలిపారు. పాఠశాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంఈవోలు, ఉపాధ్యాయులు బడిబాట ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు. కొమలంచలో పదోతరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ రూ. 500 నగదు అందించారు.



భిక్కనూరులో.. ఎంఈవో రాజగంగారెడ్డి



మాచారెడ్డిలో...



దోమకొండలో ప్రచారం చేస్తున్న టీచర్లు



రామారెడ్డి మండలం గోకుల్‌తండాలో..



లింగంపేట ఎమ్మార్సీ కార్యాలయం నుంచి..



సదాశివనగర్ మండలం ధర్మారావ్‌పేట్‌లో..



గండిమాసానిపేటలో.. ఎంఈవో రాజులు



నస్రుల్లాబాద్‌లో ..



బోర్లంలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

యోగా నిత్య జీవితంలో భాగమవ్వాలి



యోగా సాధన చేస్తున్న అదనపు కలెక్టర్ విక్టర్, అధికారులు

కామారెడ్డి క్రైం: నిత్య జీవితంలో యోగా ఓ భాగం అవ్వాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం యోగా అవగాహన, సాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత కోసం యోగా సాధన చేయాలన్నారు. కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవాలనీ, వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కార్యదర్శి సాయిరెడ్డి, ప్రతినిధులు చక్రధర్, లక్ష్మణ్, గణేష్, ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్, వైద్యులు వెంకటేశ్వర్లు, దేవయ్య, విజయ్, చైతన్య, నసీం సుల్తానా, సిబ్బంది, ఆయుర్ చైతన్యం ఆయుర్వేద, పంచకర్మ వైద్యశాల యజమాని డాక్టర్ చైతన్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ రూరల్: యోగా సాధన దైనందిన జీవితంలో భాగం కావాలని బాన్సువాడ యునాని వైద్యశాల యోగాచార్యులు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన ఆస్పత్రిలో పట్టణ ప్రముఖులు, వైద్యసిబ్బందితో కలిసి యోగాసాధన చేపట్టిన అనంతరం మాట్లాడారు. త్వరలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం, ఆయూష్ మంత్రిత్వ శాఖ రాష్ట్ర డైరెక్టర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి ఆర్‌ఎంవో డాక్టర్ సుజాత, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు అంజిరెడ్డి, నార్ల ఉదయ్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగా టీ షర్టుల ఆవిష్కరణ

కామారెడ్డి అర్బన్: అంతర్జాతీయ యోగా దినోత్సవానికి గానూ స్థానిక ఆయుర్ చైతన్యం ఆయుర్వేద, పంచకర్మ వైద్యశాల యాజమాన్యం టీషర్టులను సమకూరుస్తున్నట్లు ఆయుష్ డీపీఎం ఆకుల శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో యోగా టీషర్టులను ఆవిష్కరించారు.

చిన్నారులను అంగన్‌వాడీలో చేర్పించాలి

- విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం
- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి



నస్రుల్లాబాద్‌లో అంగన్‌వాడీబాటలో పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి

నస్రుల్లాబాద్: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యతో పాటు పౌష్టికా హారం అందిస్తామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రారంభించిన అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఐదు ఏళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ టీచర్ ఇంటింటికి తిరుగుతూ తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గౌరమ్మ, గంగమణి, శోభారాణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్: మండలంలోని కోనాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. అలాగే కోనాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలతో పాటు ఉన్నత పాఠశాలల్లోనూ బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ వెంకట రమణారావు, గంగాధర్‌గౌడ్, రతన్, గాండ్ల సాయిలు, పంచాయతి కార్యదర్శి భరత్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు శేఖర్, రాధ , రాణి తదితరులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లలను గుర్తించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

దోమకొండ : బడిబయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బడిబాట గ్రామసభ నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు.మండలంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పది పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. సమావేశంలో మండల విద్యాధికారి విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి,మాజీ జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి, మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మినీగురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నస్రుల్లాబాద్: మండలంలోని నాచుపల్లి గ్రామంలో గల గిరిజన మినీ గురుకులంలో ఒకటోతరగతితో పాటు 2–5తరగతి లో మిగిలిన సీట్ల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్‌సీవో గంగారాం నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. గిరి జన బాలికలు ఈ నెల 13లోగా దరఖాస్తు చేసుకోవాలని సూ చించారు.డ్రాపద్ధతితో సీట్లను కేటాయిస్తామన్నారు.

మద్నూర్ మండల బీజేపీ కార్యవర్గం ఎన్నిక

మద్నూర్(జుక్కల్) : మద్నూర్ మండల బీజేపీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని మండల అధ్యక్షుడు మల్లికార్జున్ తెలిపారు. ఉపాధ్యక్షుడిగా దానేవార్ సంతోష్, లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్, ప్రశాంత్, కార్యదర్శిగా చంద్రకాంత్, ట్రెజరీగా జ్ఞానేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.

కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కార్యవర్గం..

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నీలరవిని నియమిస్తూ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మెన్ మన్నె సతీష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేసినట్లు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం తెలిపారు. కోకో ఆర్డినేటర్‌గా బయ్యగోని రామును నియమించారని పేర్కొన్నారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఎల్లారెడ్డి మండలంలో నిర్మించాలి

ఎల్లారెడ్డి : యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఎల్లారెడ్డి మండలంలో నిర్మించాలని కోరుతూ బీఎస్పీ నాయకులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వాణికి వినతిపత్రం అందించారు.ఎల్లారెడ్డి నియోజకవర్గానికి మంజూరైన పాఠశాలను ఎల్లారెడ్డి మండల పరిధిలో ఎక్కడైనా నిర్మించాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు సాయిబాబా,లింగమయ్య తదితరులున్నారు.

గిరిజన గురుకులంలో ఖాళీల భర్తీకి స్పాట్ అడ్మిషన్స్

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండల కేంద్రంలో గల గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ఇంటర్‌లో ఖాళీల భర్తీకి ఈ నెల 15న స్పాట్ అడ్మిషన్స్ జరగనున్నట్లు ప్రిన్సిపాల్ మా. దవరావు తెలిపారు. సీఈసీ లో 10, హెచ్‌ఈసీలో 32, ఏఎండీటీలో 15 ఖాళీలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కళాశాలకు రావాలని పేర్కొన్నారు.

బక్రీద్ పండుగకు ఏర్పాట్లు పూర్తి

ఎల్లారెడ్డి : బక్రీద్ పండగకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు మైనారిటీ నాయకులు శుక్రవారం తెలిపారు. శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. ఈద్గా వద్ద మైనారిటీలు సామూహికంగా ప్రార్థనలు చేయనున్నట్లు వారు తెలిపారు.

కంటివైద్య శిబిరం

పిట్లం : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆప్తాల్మిక్ ఆఫీసర్ హరికిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు.

బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో ..

బాన్సువాడ రూరల్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సహకారంతో వైద్య శిబిరం నిర్వహించినట్లు కమిషనర్ శ్రీహరి రాజు అన్నారు. డాక్టర్ కీర్తి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

నేటి చిత్రం

ప్రమాదమని తెలిసినా పట్టించుకోరా



దోమకొండ: మండల కేంద్రం నుంచి అంబారిపేట గ్రామానికి వెళ్లే దారిలో పక్కనే రెండు ట్రాన్స్‌ఫార్మర్లు తక్కువ ఎత్తులో ఉన్నాయి. కాని వాటికి ఎలాంటి కంచె లేదు. వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌లకు కంచె ఏర్పాటు చేయాలి.

– నర్సింలు, దోమకొండ

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

కామారెడ్డి : 94942 60200 | ఎల్లారెడ్డి : 97053 46576 | బాన్సువాడ : 94402 11363 | జుక్కల్ : 97053 46578

భూభారతి చట్టంతో భూసమస్యలకు పరిష్కారం

- రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
- అదనపు కలెక్టర్ విక్టర్



దగ్గిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అడిషనల్ కలెక్టర్ విక్టర్

సదాశివనగర్/భిక్కనూరు: రైతుల భూ సమస్యలకు భూభారతి చట్టంతో పరిష్కారం లభిస్తోందని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) విక్టర్ అన్నారు. శుక్రవారం భిక్కనూరు మండలం గుర్జకుంట, సదాశివనగర్ మండలం దగ్గి, అమర్లబండ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 20వ తేదిన వరకు రెవెన్యూ సదస్సులను అన్ని గ్రామాల్లో పూర్తి అవుతాయని రైతులు తమ భూమి సమస్యలపై పిర్యాదులు చేస్తే వాటిని పరిష్కారిస్తామన్నారు. గుర్జకుంటలో కొందరూ రైతులు తమ భూమిని అటవీశాఖ అధికారులు ఫారెస్టు భూమి అంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేయగా దీనిపై సంయుక్త సర్వే నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదుకు తప్పని సరిగా రసీదులు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్లు సునీత, సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్లు తిరుపతి, ఆర్‌ఐలు బాలయ్య, సాహిత్య, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తాడ్వాయి/ఎల్లారెడ్డిరూరల్/నస్రుల్లాబాద్/రాజంపేట/బాన్సువాడ రూరల్ : తాడ్వాయి మండలం దేమికలాన్, సంగోజీవాడి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు ఆర్‌ఐ హారిక తెలిపారు. ఎల్లారెడ్డి మండలం మల్లయ్యపల్లి,శివాపూర్ గ్రామాలలో తహసీల్దార్ ప్రేమ్‌కుమార్ సిబ్బందితో కలిసి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రాజంపేట మండలం పెద్దాయిపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 19, సిద్దాపూర్ పరిధిలో 36 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ జానకి తెలిపారు. నస్రుల్లాబాద్ మండలం హాజీపూర్ లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ సువర్ణ పాల్గొని మాట్లాడారు. బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్‌లో నాయబ్ తహసీల్దార్ గంగాప్రసాద్, బోర్లంలో తహసీల్దార్ వరప్రసాద్‌ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించారు.

ఆధ్యాత్మికం

శబరిమాత ఆశ్రమంలో పల్లకీ సేవ

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో శుక్రవారం పల్లకీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శబరిమాత దివ్యసమాధి వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

మత్తడి పోచమ్మ ఆలయానికి విరాళం

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని మత్తడి పోచమ్మ ఆలయం నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర జాగృతి యువజన కన్వీనర్ సంపత్‌గౌడ్ రూ. 2,11,000 విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత నిజామాబాదుకు వచ్చిన సందర్భంగా ఆమె నివాసంలో శుక్రవారం లింగంపేట మత్తడి పోచమ్మ ఆలయం కమిటీ సభ్యులకు కవిత చేతుల మీదుగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దూరిశెట్టి అశోక్, గౌరవ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, కోశాధికారి గుజ్జరి మారుతి, కార్యవర్గ సభ్యులు బాలయ్య, సాయిరాం, నారాయణ, భైరయ్య, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీశారదామాత ఆలయ కమిటీ కార్యవర్గం

కామారెడ్డి అర్బన్: పట్టణంలోని స్థానిక తూర్పు హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీశారదా మాత ఆది శంకర ఆలయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా ఏనుగుల పెంటయ్య, కార్యదర్శిగా గరిపల్లి శ్రీధర్, కోశాధికారిగా తన్నీరు శ్రీహరి ఎన్నికయ్యారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.

ఘనంగా బోనాల పండుగ



బ్రాహ్మణపల్లిలో బోనాలను తీసుకెళ్తున్న మహిళలు



నర్వలో ..

నిజాంసాగర్/తాడ్వాయి/లింగంపేట/ఎల్లారెడ్డిరూరల్ : జిల్లాలో పలు చోట్ల బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.

తాడ్వాయి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో, లింగంపేట మండలం మెంగారం గ్రామంలో, ఎల్లారెడ్డి మండలం మీసాన్‌పల్లి గ్రామంలో, మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో శుక్రవారం బోనాల పండుగను నిర్వహించారు. గ్రామదేవతలకు బోనాలను సమర్పించారు. మీసానిపల్లె గ్రామంలోని ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లకు మహిళలు బోనాలతో శోభాయాత్ర నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. నర్వలో ముది రాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి బోనాలు ఊరేగింపు చేపట్టారు. పిల్లా పాపలు చల్లగా ఉండాలని, వర్షాలు సంవృద్ధిగా కురవాలని, పాడి పంటలు పండాలని అమ్మవారిని కొలిచారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నర్వ కార్యక్రమంలో గున్కుల్ సొసైటీ అధ్యక్షుడు గొట్టం నర్సింలు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పి. కాశీనాథ్, కార్యదర్శి సాయిరాం, కే. శ్రీనివాస్, సభ్యులు డి. కాశీరాం, రాజేందర్, సాయిరాం, కాశయ్య, దుర్గయ్య, రాజు, రవి, గంగాధర్, తదితరులున్నారు.



మెంగారంలో..



మీసాన్‌పల్లిలో ..